కరీంనగర్



సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 24 నవంబర్ 2022 8 పేజీలు


## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండల పరిషత్ కార్యాలయం ముందు సర్పంచుల నిరసన



**సూర్య వెల్గటూర్**

పంచాయతీలకు నిధులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలంటూ బుధవారం మండలంలోని కొత్తపేట, పాతగూడూర్, వెల్గటూర్, కొండాపూర్, గ్రామాల సర్పంచ్‌లు కొమ్ము రాంబాబు, మెరుగు మురళి గౌడ్, జగదీశ్ రెడ్డి, తాటిపర్తి (మిగతా 2లో)

# అయోమయం - గందరగోళం

- సెస్ తుది ఓటర్ జాబితా పై విమర్శలపర్వం
- తప్పులతడకగా సెస్ ఓటర్ జాబితా
- అభ్యంతరాలను పట్టించుకునే నాధుడు ఏడి?
- స్పందించని సెస్ అధికారులు
- అయోమయంలో ఓటర్లు



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ ఎన్నికల నిర్వహణ అయోమయం గందరగోళంగా మారింది. కోర్టు తీర్పు మేరకు డిసెంబర్ 24న ఎన్నికలు నిర్వహించేందుకు సహకార శాఖ ఆధ్వర్యంలో కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు రూపొందించిన సెస్ ఎన్నికల ఓటర్ లిస్టులో మాత్రం అయోమయం గందరగోళం



నెలకొంది. ముందు నుండి ప్రణాళిక లేకుండా కోర్టు తీర్పు మేరకు హడావుడిగా ఓటర్ జాబితా తయారు చేసేందుకు అధికారులు నడుం బిగించడంతో తయారైన జాబితా కాస్త తప్పుల తడకగా మారింది. సహకార సంఘం ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులైన ఓటర్ జాబితా తయారు చేయడానికి పూనుకున్న సహకార శాఖ అధికారులు, సెస్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సింది పోయి ఎవరికి వారే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో ఇటు ఓటు వేయాల్సిన ఓటర్లలోను అటు పోటీ చేసే అభ్యర్థులలోను గందరగోళం నెలకొంది. ఓటర్ జాబితా లో జీవించి ఉన్నవారు మరణించినట్టు, మరణించిన వారు బతికున్నట్టు నమోదు అవ్వడమే కాకుండా పేర్లలో తప్పులు దొర్లాయి. మగవారి స్థానంలో ఆడవారి ఫోటో, ఆడవారి (మిగతా 2లో)

## ఇల్లంతకుంట తహశీల్దారు కార్యాలయంలో ఏసిబి దాడులు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్
- మరణ ధృవీకరణ పత్రం కొరకు డిమాండ్
- ఏసిబిని ఆశ్రయించిన బాధితుడు



**సూర్య. ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్



అసిస్టెంట్ గా పని చేస్తున్న మహేశ్వరపు వెంకట రాజా కిషన్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎసిబి డి.ఎస్.పి కె.భద్రయ్య మాట్లాడుతూ మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన బొంగోని అంజయ్య తన తండ్రి చంద్రయ్య మరణ ధృవికరణ పత్రం కోసం గత నెల 29న తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు (మిగతా 2లో)

## అన్నపై పెట్రోల్ పోసి నిప్పంటించిన తమ్ముడు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తండ్రి ఇచ్చిన అప్పులను వసూలు చేయించాలంటూ పెదనాన్న కొడుకు పై పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన సిరిసిల్లలో కలకలం రేపింది.సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ కు చెందిన అరుకాల శ్రీనివాస్ పై అరుకాల రాజు అనే వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పట్టించాడు.గమనించిన స్థానికులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఆరకాల రాజు,శ్రీనివాస్ అన్నదమ్ముల పిల్లలు కాగా అరుకాల రాజు తండ్రి నరసయ్య కొంతమందికి డబ్బులు అప్పులు ఇచ్చి ఇటీవల మృతి చెందాడు. అట్టి డబ్బులను వసూలు చేయాలని అరుకాల రాజు తన



పెదనాన్న కొడుకు అయిన అరుకాల శ్రీనివాసులు ఒత్తిడి చేశాడు. కొంత మేరకు డబ్బులు ఇప్పిచ్చినప్పటికీ మరికొందరి (మిగతా 2లో)

## మహిళల భరోసా కోసం ఉమెన్స్ హెల్ప్ డెస్క్

- సిరిసిల్ల ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్య కరీంనగర్**



మహిళకు భరోసా కల్పించేందుకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ మరింత దోహదపడుతుందని సిరిసిల్ల ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మహిళలు, చిన్నారులు తమ సమస్యలను మరింత స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్లకు చేరుకోగలిగేలా చేయడంపై దృష్టి పెట్టిన పోలీస్ శాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, రిసెప్షనిస్టులకు ఉమెన్ హెల్ప్ డెస్క్ విధులపై రెండు రోజుల శిక్షణ (మిగతా 2లో)





## అభిరుచి, గంభీరత ఉన్న పారిశ్రామికవేత్తలు వ్యాపారంలో రాణిస్తారు

- జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

**సూర్య బ్యూరో - ఉమ్మడి కరీంనగర్**

వ్యాపార రంగం అనేది కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే పరిమితం కాదని, కష్టపడే తత్వం, అభిరుచి, గంభీరత ఉన్న పారిశ్రామికవేత్తలుగా వ్యాపారంలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. బుధవారం కలక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా పరిశ్రమల కేంద్రం అద్వర్యంలో నిర్వహించిన ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకము అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపారస్తులుగా వ్యాపారంగంలో నిలదొక్కు కోవాలనే ఆశ ఉన్నంత మాత్రానా సరిపోదనే వ్యాపారం (మిగతా 2లో)

# కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పెన్షనర్స్ తరపున డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రి మోదీని కోరుతూ చేపట్టిన ప్రజా ప్రతినిధులతో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక లేఖ తో పాటు పోస్ట్ కార్డు రాసి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవ భృతియే పెన్షన్. అలాంటి భృతిపై పన్ను అన్యాయమేనన్నారు.బీజేపీ ఎం.పి.లు బండి సంజయ్,ధర్మపురి అరవింద్ తో పాటు కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ



పదవుల్లో ఉన్న బీజేపీ నేతలు సత్వరం స్పందించాలన్నారు .తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు, పెన్షనర్స్ కు ఎ రాష్ట్రంలో లేని వేతనాలు,పెన్షన్లు ఇస్తుంటే వాటిలో దాదాపు 30 శాతం వరకు ఆదాయపు పన్నుకే వెచ్చిస్తు ఆర్థిక ఇబ్బందులకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పెన్షనర్స్ ను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలనే డిమాండ్ తో నాలుగేళ్ళ నుంచి డిల్లీ వెల్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికీ పట్టించుకోకుండా ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే డిసెంబర్ చివరి వారంలో మళ్లీ ఢిల్లీ వెళ్లి ధర్నాలు చేసి రాష్ట్ర ఎంపీలను,కేంద్ర మంత్రులను కలిసి తమ డిమాండ్ ను పార్లమెంట్లో వినిపించాలని కోరుతామన్నారు. ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ఆదాయపు పన్ను పరిమితిని రూ 2.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని పెన్షనర్స్ కు మద్దతునిచ్చిన టీ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ భోగ శశిధర్,కో చైర్మన్ ఎం.డి.వకీల్ డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుంచి దరూర్ క్యాంపులో ఉన్న పోస్ట్ డబ్బా వరకు ర్యాలీగా వెళ్లి పెన్షనర్లు ప్రధాన మంత్రి కి పోస్ట్ కార్డుల పై వినతి రాసి పంపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్, ఎం.డి.యాకూబ్, పి.ఆశోక్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు కొక్కుల నారాయణ, రాచకొండ శ్రీనివాస్, భీమయ్య, యూసుఫ్, హన్మాండ్లు, మధుసూదన్ రావు, గంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, కూసరి అనిల్ కుమార్, పంబాల రాం కుమార్,జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.




## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల రైల్వే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈనెల 26 27 తేదీల్లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రైల్వే వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పడాల నారాయణ గౌడ్, రాచమడుగు శ్రీనివాసరావు,సత్యపాల్ ,తిరుమల్ ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి రూ 10,000 రెండో బహుమతి రూ 5000 మూడు నాలుగు బహుమతుల కింద రూ 2000 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో కేవలం డబుల్స్ షటిల్ మ్యాచ్ ఆడడానికి అవకాశం ఉందని వారు తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొని జట్లు రూ 600 ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు.. సెల్ నెంబర్లుబీ 90593992 34, 8466081109 లలో సంప్రదించాలని కోరారు. ఈ టోర్నమెంట్ కోరుట్ల పట్టణంలోని భీమవరం దుబ్బ ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు.

## శివయ్యకు పార్థివలింగార్చన

**సూర్య మెట్‌పల్లి**



మాస శివరాత్రి సందర్భంగా పట్టణంలోని కళానగర్ స్వయంభు హనుమాన్ ఆలయంలో మంగళవారం రాత్రి శివయ్య కు (శివునికి) పార్థివ మహాలింగార్చన కార్యక్రమాన్ని. అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అరవింద శాస్త్రి మంత్రోచ్చారణల మధ్య స్వామికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో, వివిధ రకాల పుష్పాలతో అభిషేకం చేశారు. పార్థివ లింగార్చన కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అర్ధరాత్రి వరకు భక్తిశ్రద్ధలతో పార్థివమహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తొలిమెట్టుతోనే అభ్యసన సామర్థ్యాల పెరుగుదల.

**- జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ పూర్ణ దేవేందర్.**

**సూర్య,రాయికల్**



తొలిమెట్టు తోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందుతున్నాయని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణ దేవేందర్ అన్నారు.రాయికల్ మండలం బోర్నపల్లి ,జగన్నాథ్ పూర్ లోని పాఠశాలలను బుధవారం సందర్శించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్య పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడానికి తరగతి గదుల్లో పాఠ్యంశానికి సంబంధించిన బోధన సామాగ్రి వినియోగించాలని సూచించారు.తెలుగు, ఇంగ్లీష్,గణితము సోపానాలకు అనుగుణంగా బోధించాలన్నారు.సి గ్రేడ్ పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.అనంతరం రెండు గ్రామాల్లోని జనాభా వివరములు సేకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అలిశెట్టి అమరేందర్,రాపర్తి నరసయ్య,ఆసిఫ్ బేగ్,సుధాకర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ నూతి సత్యనారాయణ,కుడుకల రవీందర్, గ్రామ కార్యదర్శి నరేష్ లు పాల్గొన్నారు

## బీపీ,షుగర్ మందుల కిట్ల పంపిణీ

**సూర్య వెల్గటూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసంక్రమిక వ్యాధుల నివారణలో భాగంగా మధుమేహం ,రక్తపోటు వ్యాధులకు చికిత్స నిమిత్తం వాడే మందుల కిట్లను జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ కున్నామల్ల లక్ష్మి లింగయ్య,జడ్పీటిసి బి సుధారాణి రామస్వామి, లు బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రమేష్, సమీనా, వైద్య సిబ్బంది శ్రీనివాస్, ప్రసన్న, ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలో బుధవారం బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల బిఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,జన నేత ప్రవీణ్ కుమార్ 55వ పుట్టినరోజు వేడుకలు కేకు కట్ చేసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలకు కేకు,స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెడ్డు శేఖర్, వేములవాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాలె నీలకంఠం, బి అర్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పాలెపు సంజీవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లూరి కిషన్, బాలె మహేష్, కొత్తూరి స్వామి, మారంపెల్లి శశి, నల్లూరి పవన్, కాశవత్రి శశి కుమార్, దూలురు వికాస్, నల్ల వర్షన్, మారంపెల్లి మహేష్, మారంపెల్లి ప్రవీణ్, చిట్యాల రాజేష్, నల్ల రాజు, చిట్యాల వెంకటేష్, పాలెపు వంశీ, ఎర్రోల్ల నిఖిల్, భూపెల్లి శ్రీకాంత్, కోరెపు రాము, నల్ల నిఖిల్, కోరెపు లక్ష్మణ్, కటుకూరి ప్రణయ్ కుమార్, ఆకుల సాయి,ఎండి ఫర్హాన్, చిట్యాల హరీష్, ఎర్ర ప్రభు, బుల్లె ప్రవీణ్, చెవులమద్ది శేఖర్, నక్క అవినాష్, నల్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## కట్లకుంట ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ వితరణ

**సూర్య మేడిపల్లి-భీమారం**



మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన తేలు నరేష్-మానస మెడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలోని యెస్ సి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గద్దె నిర్మాణం చేసి పురిఫైడ్ వాటర్ ప్లాంట్ ను వితరణ చేశారు.ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యకమేటి చైర్మన్ నర్సయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కల్వకుంట్లకు ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల టాటా మ్యాజిక్, ఆటో, జీప్, వెహికల్స్ జేఏసీ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను ఘనంగా సన్మానించారు. యూనియన్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుగులావత్ శివలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు రంగు సంపత్ గౌడ్, క్యాషియర్ వన్నెలదాస్ వెంకటరమణ, రైటర్ దాసరి రాకేష్ ,ఉదయ్,గోడిసెల గంగాధర్, రంగం రాజు, కావాటి గంగాధర్, పుట్ట శంకర్ సత్తయ్య రాజేందర్ లింగం రహీం అంజయ్య , బైరి చిలకయ్య, జేఏసీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఫకిర్ల జీవనోపాదికి ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఫకీర్ సంఘం సభ్యుల వినతి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఫకిర్ల జీవనోపాదికి ఆర్థిక తోడ్పాటునూ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. శాసన మండలిలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఫకీర్ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. తమజి జీవనోపాధికి మోపెడ్లు అందజేయాలని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ఫకిర్లకు వర్తింపజేసెలా కృషి చేయాలనీ జీవన్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో ఫకిర్ల సమస్యను లేవనెత్తుతానని హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాపరంగా, సామాజికంగా వెనకబడిన సామాజిక వర్గం ఫకిర్లని, వీరికి ఆర్థిక తోడ్పాటు అందించాలనీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఫకీర్ బీసీఈ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలీం, నాయకులు మసూద్ అలీ, ఫక్రొద్దిన్,హమీద్, యాకూబ్, ఖాశీం, ఫరీద్, జైనుద్దిన్, లతీఫ్, బాబుమియాలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్య- కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ద్యావనపెల్లి రమేష్ అనే వ్యక్తి కి సీఎం సహాయ నిది నుండి మంజూరు అయిన 60000 రూపాయల విలువగల చెక్కును బుధవారం ఎంపీపీ తోట నారాయణచేతుల మీదుగా అందించటము జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శారద లింగారెడ్డి ,ఉప సర్పంచ్ ముస్తఫా, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సురభి నవీన్ కుమార్

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో బుధవారం సత్య సాయి బాబా 95 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గం బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్ హాజరయ్యి ప్రత్యేక పూజలను నిర్వహించారు .అనంతరం సత్యసాయి బాబా కమిటీ సభ్యులు నవీన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం , అన్నదాన పాల్గొన్నారు. ఆయన వెంట టీవీ రాజశేఖర్ ముధం సత్యనారాయణ, గిన్నెల అశోక్ ,రమేష్ ,బైన ప్రశాంత్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**-రాష్ట్ర సాంసకృతిక సారథిఛైర్మన్‌రసమయి బాలకిషన్**

**సూర్య ఇల్లంతకుంట**



ప్రభుత్వం అందిస్తున్న ఉచితంగా శిక్షణలు ఇచ్చి స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికాభవృద్ధికి బాటలు వేసుకోవాలని రాష్ట్ర సాంసకృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన జిల్లా షెడ్యూల్ కులాల సేవసహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ అధ్వర్యంలో టైలరింగ్ లో ఉచిత శిక్షణ తీసుకున్న మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ సారథ్యంలో సంక్షేమమే ఎజెండాగా సాగుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం,జీవనదిలా సంక్షేమ పథకాలు, అర్హత కలిగిన ప్రతి పేదింటి కి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందులో భాగంగానే మహిళలు తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి మరెవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఇందుకోసం మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను పంపిణీ చేస్తోందని, అందులో బాగంగా నే ఇల్లంతకుంటలో 70 మంది మహిళలకు ధృవీకరణ పత్రాలు, కుట్టు మిషన్లు అందజేసినట్లు తెలిపారు. గ్రామీణ మహిళల్లో సృజనాత్మకత నైపుణ్యత ఉన్న విద్యార్హత లేని కార ణంగా వెనుకబడిపోతున్నారని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసాగా ఉండాలని వారు వారు ఆర్థికంగా కూడా అభివృద్ధి చెంది వారి కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను ఉన్నత చదువులు చదివించే అవకాశం కలుగు తోందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిదులను,అధికారులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు, ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మామిడి సంజీవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్, వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్ గౌడ్, ఫ్యాక్స్ ఛైర్మన్ లు అన్నాడీ అనంతరెడ్డి, గొడుగు తిరుపతి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ, స్థానిక సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య యాదవ్, తీగల పుష్పలత నాగయ్య, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎండి సాదుల్, జిల్లా డైరెక్టర్ ఏలేటి మాధవరెడ్డి, ఐకెపి ఎపిఎం వాణిశ్రీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద చిన్నారికి ఆర్థికసాయం

**సూర్య రుద్రంగి**



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన మ్యాదరి అవంతిక తల్లిదండ్రులను కోల్పోయి పేదరికంతో బాధపడుతుండటంతో చిన్నారికి తమవంతుగా సాయంగా రుద్రంగి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2000-2001 బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మ్యాదరి అవంతిక తమవంతుగా సాయంగా 10 వేల రూపాయల అందజేయడం జరిగిందన్నారు. ఇంకెవరైనా దాతలు ఉంటే మానవత దృక్పదంతో ముందుకు వచ్చి చిన్నారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2000-2001 బ్యాచ్ విద్యార్థులు గడప వేణు, అల్లూరి గంగారెడ్డి, తర్రె శ్రీనివాస్, కాదాసు మహేంధర్, మ్యాకాల శ్రీధర్, గడ్డం సంతోష్, బాస రవి, బైరెడ్డి నరేష్, నాయకులు జెలేంధర్, మర్రిపల్లి విశాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావుకు ఘన నివాళి

**సూర్య సిరిసిల్ల టౌన్**



పోడు భూములు సాగు చేయవద్దు అన్న అటవీ శాఖ అధికారి శ్రీనివాస రావును అతి కిరాతకంగా దాడి చేసి హత్య చేయగా సిరిసిల్ల ఫారెస్ట్ అధికారులు శ్రీనివాసరావుకు ఘన నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెంలో గొత్తుకొయ్యాలా దాడిలో మృతి చెందిన డీఎఫ్ఓ శ్రీనివాసరావుకు సిరిసిల్ల ఫారెస్ట్ సిబ్బంది ఘరనివాళ్లు అర్పించారు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు. నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, సెక్షన్ ఆఫీసర్లు భులక్ష్మి, పాపి రాజు, రంజిత్, పద్మలత ఉన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

**-ఎస్సై రమేష్**

**సూర్య చందుర్తి**



అసాంఘిక కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు. ఫోక్సో కేసులు. అసాంఘిక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దని కోరారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం. అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రంపై పోరాటానికి సిద్ధం కావాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ**



**సూర్య, ఎల్లారెడ్డిపేట**

అధికారంలోకి వస్తే 100 రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను కేంద్రంలో అధికారంలో ఉండి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న పార్లమెంట్లో ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించకుండామోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 25న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమావేశం జరుగుతుంది అన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ వచ్చేస్తున్నారని తెలిపారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణసాధించేవరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ యువత యువకులు ముందు వరసలు నిలబడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగుల ఓసి లోని పేదలను కలుపుకొని రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుదామని కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కట్కూర్ సురేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ఏ.గోపాల్, వీర్నపల్లి మండల నాయకులు వడ్లు రాజ్యం మాదిగ, మొక్క చంద్రన్న, నేదురు దేవయ్య, ముక్క ఎల్లన్న, శ్రీనివాస్, మధు, పోచయ్య, నరసయ్య, మైసయ్య, మల్లయ్య, దేవయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 26న సిరిసిల్లలో అమర గాయకుడు ఘంటసాల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఘంటసాల కల్చర్ అకాడమీ అధ్యక్షులు ఎండి సలీం తెలిపారు. బుధవారం రోజున సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శతాబ్ది గాయకుడు ఘంటసాల జయంతి ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎండి సలీం మాట్లాడుతూ ఈనెల 26న సిరిసిల్లలో నీ పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం గంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఘంటసాల అభిమానులు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరు శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నరసయ్య , లంబోదర కల్చర్ అకాడమీ అధ్యక్షులు కళా అశోక్,సాంబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



**సూర్య రాజన్న సిరిసిల్ల**

## నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకం

**-అదనపు ఎస్పీ చంద్రయ్య**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సమాజంలో నేరాల అదుపులో బ్లూ కోల్ట్స్ పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్స్ అధికారుల పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాధితులకు వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని అన్నారు. తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని పట్టణాల, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబందించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టాలని అన్నారు. డ్యూటీ లో భాగంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసిన అంశాలపై సిబ్బందికి వివరించారు. బ్లూ కోల్ట్ సిబ్బంది లేదా పెట్రోల్ వెహికల్స్ సిబ్బంది తమ విధులలో భాగంగా పాయింట్ బుక్స్, ఎం.ఓ క్రిమినల్స్ ను చెక్ చేయడం లాంటి విషయాలపై తగు సూచనలు చేశారు. ప్రజలలో భద్రతభావం పెంపొందిస్తూ నేరస్థులకు నేరం చేస్తే పట్టుబడుతామనే భయం కల్గించే లక్ష్యంతో బ్లూ కోల్ట్స్ సిబ్బంది పని చేయాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న క్రిమినల్స్ ను గుర్తించడంలో కీలకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ వర్తికాల్ ఇంచార్జ్ సి.ఐ వెంకటేష్ బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిఐటియు మూడో మహాసభలను విజయవంతం చేయండి

**-కార్మికులకు బోయిన్పల్లి మండల సిఐటియు పక్షాన పిలుపు**

**సూర్య బోయిన పల్లి**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో మహాసభలు డిసెంబర్ 4,5, తేదీలలో కార్మిక కేంద్రమైన సిరిసిల్లలో నిర్వహిస్తున్నాము. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సవాలు వాటిని అధిగమించడానికి ఉద్యమ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. ఈ రెండు రోజులపాటు జరిగే మహాసభలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ పరిశ్రమల సంస్థల్లో పనిచేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్టు ఉద్యోగులు సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు, స్కీం వర్కర్లు జిల్లాలోని మున్సిపల్ పట్టణాల అన్ని మండలాల కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్న సందర్భంలో వేలాది మందితో కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుంది. వీటికి సిఐటియు రాష్ట్ర నాయకత్వం కూడా హాజరవుతున్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున కార్మిక లోకం తరలిరావాలని, అలాగే ఈ మహాసభలో జయప్రదానికి జిల్లాలో, మండలాలలో ఉన్నవ్యాపారస్తులు, దుకాణదారులు, పత్తి వ్యాపారస్తులు మీ వంతుగా ఆర్థిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమం బోయిన్పల్లి మండల కేంద్రంలో హామాలి సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేసి మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, అమలి సంఘం అధ్యక్షులు పొత్తూరి మహేందర్, దాసరి జగన్, పెగ్గర్ల లచ్చయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టీకరణను వెంటనే రద్దుచేయాలి

**- ఏఐటీయుసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టీకరణను వెంటనే రద్దుచేసి ఆ స్థానాల్లో పర్మినెంట్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి జీడికె - 11వ బొగ్గు గనిలో ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన గేటు మీటింగ్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న టీబీజీకెఎస్ సహకారంతో కాంట్రాక్టీకరణ విపరీతంగా పెరిగిపోయిందని, రాబోయే ఎన్నికల్లో ఆ యూనియన్ కు కార్మికులు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టీకరణతో రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ కాస్టుల్లో, భూగర్భ గనుల్లో బొగ్గుతీసే విధానం కూడా ఇటీవల మొదలు పెట్టారని దీంతో పర్మినెంట్ కార్మికుల ఉనికి ప్రశ్నార్థకంగా మారే



ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో సింగరేణి సంస్థలో మొత్తం కాంట్రాక్టు కార్మికులే ఉంటారని పర్మినెంట్ కార్మికులను తీసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల వద్ద సాంకేతిక పనులు నిర్వహించేందుకు అధికారులు ఐటిఐ పాసైన వారినుండి దరఖాస్తులు ఆహ్వానించిందని, శిక్షణ కావాలనుకునే వారు సింగరేణిలో పర్మినెంట్ ఉద్యోగం కావాలని అడగమంటూ హామీ పత్రం అడగడం ఏమిటని సీతారామయ్య ప్రశ్నించారు. భవిష్యత్తులో సింగరేణిలో పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బొగ్గుగని కార్మికుల వేజ్ బోర్డు పరిష్కారం విషయంలో కేంద్ర ప్రభుత్వం యొక్క డి.పి.ఇ గైడ్ లైన్స్ ప్రకారం 10 శాతం మాత్రమే పెంచుతామనడం సరికాదని, ఈ నెల 30న ఈ అంశం పరిష్కారం కాకపోతే సమ్మె తప్పదని, సమ్మెకు సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు నెలల్లో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖను, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఇంకా మొండిగా వ్యవహరిస్తే మరో మారు ఎన్నికల విషయంలో కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయుసీ కేంద్ర కమిటీ నాయకులు వేల్పుల నారాయణ, స్థానిక నాయకులు రంగు శ్రీనివాస్, వెంకటరెడ్డి, గద్దం రాములు, గౌడిశల నరేశ్, ఏవిఎస్.ప్రకాశ్, కిరణ్, రాజేశ్వర రావు, సిర్ర మైసయ్య, సల్ల రవిందర్, మోర సమ్మయ్య, పడాల కనకరాజు, బూడిద మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన రుక్మాపూర్ గ్రామస్తులు

**సూర్య, చొప్పదండి**



మనుషులు మృతి చెందితే నిర్వహించినట్లే వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు మండలంలోని రుక్మాపూర్ గ్రామస్తులు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం రుక్మాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఒక వానరం (కోతి)అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. చివరికి బుధవారం ఆ వానరం మృతి చెందింది. అయితే గ్రామస్తులు అంతా కలిసి వానర మృత దేహాన్ని మనుషుల తరహాలో పాడె పై ఊరేగింపుగా తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ చిలుక లింగయ్య, ఉప సర్పంచ్ ముద్దసాని చిరంజీవి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొంతిసారపు సంపత్, సతీష్, కొమురయ్య, సత్యనారాయణ, నరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో శ్రీసత్యసాయి జన్మదిన వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం రోజు శ్రీసత్యసాయి97వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయి భక్తులు ప్రాతః కాలమున సాయి నామ స్మరణ చేస్తూ నగరసంకీర్తన చేశారు.అనంతరం గ్రామసర్పంచ్ అభిలాష్ జెండా ఆవిష్కరణ చేయగా సాయి భక్తులందరూ కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.సాయిరాం పల్లకి సేవలో భక్తులు పులిహోర పంచారు.ఈకార్యక్రమంలో సాయిరాం గ్రామ శాఖ కన్వీనర్ వడ్లగట్ట గణేష్,యూత్ కోఆర్డినేటర్ శ్రీగదే రత్నాకర్,మహిళ యూత్ కోఆర్డినేటర్ చౌదరపు గిరిజ,సాయిరాం భక్తులు చంద్ర శేఖర్,అనిల్,రాజయ్య, సీతయ్య, హన్మండ్లు, అనుమల్ల గంగమ్మ,సాయబ్, శంకరమ్మ,మెంనేని మంజుల, గంగమ్మ, మరిపెల్లి మల్లమ్మ,భక్తులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడిగా మర్రి రాజు

**- కార్యదర్శిగా మర్రి ఐలయ్య యాదవ్ ఎన్నిక**

**సూర్య -చిగురు మామిడి**

చిన్న ముల్కనూరు గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి.అధ్యక్షులుగా మర్రి రాజు యాదవ్,కార్యదర్శిగా మర్రి ఐలయ్య యాదవ్,డైరెక్టర్లుగా లెంకల మహేష్,బండ రాజ్ కుమార్,లెంకల నవీన్,భూస ఐలయ్య,బూస సతీష్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిని ప్రసన్నారెడ్డి తెలిపారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల సంఘం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.వీరి ఎన్నిక పట్ల యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రి కొమురయ్య,తేలు బాలయ్య,మర్రి రమేష్,కుంచం ఐలయ్య,లెంకల రాజు,మర్రి బక్కయ్య,మర్రి కొమురయ్య,మర్రి అనిల్,లెంకల కొమురయ్య,బూస చంద్రయ్య, జిల్లెల్ల బక్కయ్య,జిల్లెల్ల ఐలయ్య, జిల్లెల్ల శ్రీను,మర్రి రవీందర్, బూసరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి ని కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**- రోగులకు మెరుగైన సేవలు అందించాలి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం సూచించిన విధంగా సుఖ ప్రసవాలు పెంచాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆయన ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య శ్రీ విభాగం, ఒపి, ఆపరేషన్ థియేటర్లను సందర్శించి ఆసుపత్రిలోని వసతులు, వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో చేపట్టిన అతిథి గృహ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రముగా ఉండేలా జాగ్రత్తలు తీసుకువాలని డాక్టర్లు, వైద్య సిబ్బందికి సూచించారు. వీలైనన్ని ఎక్కువ నార్మల్ డెలివరీలు అయ్యేలా కృషి చేయాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి హుజురాబాద్ ఆసుపత్రికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన కోరుట్ల దివ్యాంగులు

**సూర్య- కోరుట్ల**



డిసెంబర్3 న జరిగే దివ్యాంగుల దినోత్సవ0 పురస్కరించుకొని జగిత్యాల వివేకానంద స్టేడియంలో బుధవారం నిర్వహించిన క్రీడ పోటీలను ప్రారంభించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి నీ కోరుట్ల పట్టణ,మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు లంకదాసరి దేవదాసు,కార్యదర్శి చెట్ పల్లి ఓం ప్రకాశ్ గార్లు, ఇట్టి కార్యక్రమ0 లో జిల్లా అద్యక్షులు మాదాష్ ప్రవీణ్,కార్యదర్శి రాజేష్ ,డివిజన్ అద్యక్షులు ఓడనల శ్రీనివాసు, JAC కన్వీనర్ అబ్దుల్ అజీజ్, జిల్లాలో నీ దివ్యాంగుళు పళ్గోన్నరు.

## పల్లెదవ ఖానాలో నాణ్యమైన విద్యను అందించాలి

**సూర్య చిగురుమామిడి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పల్లె దావకానాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటుందని వైద్యాధికారి రాచమళ్ళ కార్తీక్ తెలిపారు. బుధవారం బొమ్మనపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భవతులకు టెటనస్ డిప్తిరియా టీకాలను వేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ .చిన్న చిన్న అనారోగ్యాలకు గ్రామీణ ప్రాంతవాసులు పీహెచ్సీ, సీహెచ్సీ, పెద్ద ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇకపై సొంత గ్రామంలోనే వైద్యసేవలు పొందొచ్చని, గ్రామీణ ప్రాంతప్రజల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రాల్లో పల్లె దావఖన వైద్యులను నియమించిందని తెలిపారు.ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో బీపి, షుగర్ టెస్టులు చేస్తామన్నారు. ప్రతిరోజు నలభై మంది రోగులకు ఓపి చూస్తామని తెలిపారు.ఇక్కడ రెండవ ఏఎన్ఎం గాలిపెల్లి స్వరూప ఆశా కార్యకర్తలు కొంకట లింగవ్వ, కొంకట సుగుణ, మిట్టపల్లి సుజాత ఉన్నారు.




## ఎంపీపీ మామ అకాలమరణం

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలం ఎంపీపీ సరి గొమ్ముల పావని భర్త వెంకటేష్ తండ్రి నారాయణ బుధవారం అకాల మరణం పొందారు. బూజునూరి గ్రామానికి చెందిన నారాయణ కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతు వైద్యానికి శరీరం సహకరించక బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .ఆయన మరణం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది . ఈ సందర్భంగా ఎంపీపీ పావని వెంకటేష్ సన్నిహితులు పలువురు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**సూర్య -పెద్ద పెల్లి రూరల్**

మండలం పాలితం (పుట్టపల్లె )గ్రామానికి చెందిన తమ్మనబోయిన లక్ష్మి (35)బుధవారం ఉదయం పత్తి మందు త్రాగగా కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాల కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు తరచూ గొడవ పడుతుండగా విసిగిచెంది క్షణికవేశం లో విషం తీసుకొని మృతిచెందినట్లు ఎస్ ఐ కే రాజేష్ తెలిపారు.మృతురాలి అన్న పర్వతాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.మృతురాలి కి అలేఖ్య (12)అంకిత (10)ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## క్రిమిసంహారక విషం తాగి మహిళ మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మండలం పాలితం (పుట్టపల్లె )గ్రామానికి చెందిన తమ్మనబోయిన లక్ష్మి (35)బుధవారం ఉదయం పత్తి మందు త్రాగగా కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాల కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు తరచూ గొడవ పడుతుండగా విసిగిచెంది క్షణికవేశం లో విషం తీసుకొని మృతిచెందినట్లు ఎస్ ఐ కే రాజేష్ తెలిపారు.మృతురాలి అన్న పర్వతాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.మృతురాలి కి అలేఖ్య (12)అంకిత (10)ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పరామర్శ

**సూర్య రామడుగు**



మండలంలోని గుండి గ్రామానికి చెందిన బండారి ఆంజనేయులు గత కొద్ది రోజుల క్రితం మరణించారు.మృతుడి కుటుంబాన్ని బీజేపీ స్టేట్ ఎస్ సి సెల్ కో కన్వీనర్ జాడీ బాల్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్, మండలం ఎస్ సి సెల్ అధ్యక్షుడు జితేందర్, మండలం ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు శివ నాయకులు చిరంజీవి, వేదిర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి యువకుడు మృతి

**సూర్య మేడిపల్లి భీమారం**



మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన గంగానవేని వెంకటేష్25 అనేయవకుడు గత కొన్ని సంవత్సరాలుగా ఫైట్స్ వ్యాధి తో బాధపడుతూ పలు హాస్పిటల్ లలో చికిత్స చేయించు కొన్న ఫలితం లేక జీవితంపై విరక్తి చెంది గత శుక్రవారం రోజు ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంభం సభ్యులు గమనించి అతనిని చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించు చుండగా చికిత్స పొందుతూ బుధవారం రోజు మృతి చెందాడు.మృతుని తండ్రి గంగానవేని మల్లేష్ పిర్యాదు మేరకు మేడిపల్లి యెస్ ఐ సుధీర్ రావు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలి

**- పెద్దపల్లి జిల్లా సహకార అధికారి కె.మైఖల్ బోస్**

**సూర్య మంథని**



పెద్ద పల్లి జిల్లా  మంథని మండలం లోని ఊరూరా వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి కె.మైఖల్ బోస్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని పరిధిలోని చిన్న ఓదాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్ ప్రారంభించగా విలోచవరం కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పోతారం కేంద్రాన్ని సింగిల్ విండో ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి మల్లెపల్లి కేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు తగరం సుమలత-శంకర్ లాల్ బుధవారం ప్రారంభించారు. ముందుగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి కె.మైఖల్ బోస్ మంథని సహకార సంఘాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పిఎసిఎస్ 230, డిసిఎంఎస్ 14 కలిపి మొత్తం 244 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇవన్నింటిని సహకార శాఖ ద్వారానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా మంథని సహకార సంఘం ద్వారా 34 కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌర సరఫరాల శాఖ సహకారంతో గత 8 సీజన్ల నుంచి రైతుల నుంచి తీసుకొని వారికి ఎలాంటి నష్టం లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నట్లు తెలిపారు. బార్ దాన్, రైస్ మిల్లు అలాట్ మెంట్ల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. కౌలు రైతుల విషయంలో కొంత ఇబ్బంది ఉందని, కౌలు రైతులు ముందుగా ట్యాబ్ లో ఏఈఓ లాగిన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. 17శాతం తేమ కలిగిన, ఏఈఓలు ముందుగా సర్టిపై చేసిన ధాన్యాన్నే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. శీతాకాల సీజన్ కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ల ద్వారా శుభ్రపర్చి ఆరబెట్టుకోవాలని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో రైతులకు వెన్నంటే ఉండి వారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని అన్నారు. రైతులందరి సహకారంతో సంఘం ద్వారా నిర్వహిస్తున్న 34 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని, చివరి గింజ కొనుగోలు వరకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, జిల్లా సహకార అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతుల సహకారంతో ఊరూరా కేంద్రాలను ప్రారంభించుకున్నామని, అదేవిధంగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు నాగారం శివారులో రైస్ మిల్లు నిర్మించబోయే స్థలాన్ని పరిశీలించారు. ముందుగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి మైఖల్ బోస్ కు సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బోకెతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్ దాసరి లక్ష్మి-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్ సర్పంచులు ఎడ్ల పద్మ-బాపు, ఎరుకల తిరుపతమ్మ-రవి బండ రమేష్, జాగిరి స్వప్న-సదానందం, ఎంపీటీసీ తొంబురపు సుజాత-తిరుపతి, బడికెల దేవమ్మ-లింగయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ గొబ్బూరి వంశీ, సిఈఓ మామిడాల అశోక్ కుమార్ నాయకులు మంథని విజయ్ కుమార్ మోతుకు సమ్మయ్య చీపిరిశెట్టి లింగయ్య తూండ్ల అంజయ్య దేవరకొండ మహేందర్ రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.




## రక్తదానంచేసి ప్రాణదాతలు కావాలి

**-ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**సూర్య సెంటినరీ కాలనీ**



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విద్యార్థుల నుంచి విశేషమైన స్పందన లభించింది. 152 విద్యార్థులు రక్తదానం చేయడం గమనార్హం. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆర్ దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.  ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురిని కాపాడిన వారవుతారన్నారు. ముఖ్యంగా తల సేమియా, సికిల్ సెల్ , గర్భిణీ స్త్రీలకు, ప్రమాదాలలో ఉన్న వారికి ఆదుకున్న వారు అవుతారన్నారు. ఏడాదిలో కనీసం మూడు సార్లు రక్తదానాన్ని చేయాలన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ప్రాణాపాయంలో ఉన్న వారిని కాపాడిన వారవుతారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఆఫీస్ సూపర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, సభ్యులు శ్రీనివాస్ , కాసర్ల శ్రీనివాస్ , తలసీమ సంక్షేమ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్, బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు ప్రజ్వల, హనుమంతరావు టెక్నీషియన్స్ సురేష్, సతీష్, రాము , హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ క్లస్టర్ అధిపతి రాజనరసయ్య, రామగుండం బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.విద్యాసాగర్, ఆపరేషన్ మేనేజర్లు బి.కుమారస్వామి, జి.మహేందర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కే.సదానందం, బి.సుమతి, ,అజార్ వాహబ్ ,పి.తిరుపతి, జి.శ్రీధర్, టీ.కావ్య, ఎల్.వినోద్ కుమార్ , వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షునిగా జక్కేవిష్ణువర్ధన్ గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సమాచార హక్కు రక్షణ చట్టం మండల శాఖ అధ్యక్షునిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన జక్కె విష్ణువర్ధన్ గౌడ్ ను నియమించినట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షులు అరవింద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన విష్ణువర్ధన్ గౌడ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తానన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో అవకతోకలను, పనుల వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. సమాజంలో జరుగుతున్న ఎటువంటి విషయం అయినా సునాయాసంగా సామాన్యుడు సైతం సేకరించడం ఒక్క సమాచార హక్కు చట్టం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్యునికి ఒక వజ్రాయుధముల ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.తన నియమకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబిఏ విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ పై అవగాహన

**సూర్య సుల్తానాబాద్**




మండలంలోని దుబ్బపల్లి నిగమ ఇంజనీరింగ్ కళాశాల లోని ఎంబిఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం కోర్సు ప్రాముఖ్యత, స్కిల్ డెవలప్మెంట్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజినెస్ మేనేజ్ మెంట్ ప్రొఫెసర్ డా.సతీష్ కుమార్ విద్యార్థులకు ఎంబిఏ కోర్సు ద్వారా కలిగే ప్రయోజనాలు, ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక పద్ధతిన కోర్సు నేర్చుకోవడం, స్కిల్ డెవలప్మెంట్, యూనివర్సిటీ నిబంధనలు, కోర్సు సిలబస్ పై విద్యార్థులకు వివరించారు. తమ కళాశాలలోని విద్యార్థులకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై విద్యను అభ్యసించాలని కళాశాల డైరెక్టర్ డా. డి. అంజి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా. రమణా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. డి. దేవయ్య, సంపత్, ప్లేస్ మెంట్ ట్రైనర్ మహేష్, లెక్చరర్ సురేష్ లతో పాటు పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణి

**సూర్య మంథని**

మంథని ఎమ్మెల్యే  దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు  మండలంలోని నాగారం గ్రామానికి చెందిన  బూడిద శ్రావణ్ కు  రూ.15000/ సీఎంఆర్ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన నాగారం మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్  దోనగొర్ల శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు కొప్పుల భూమయ్య సోషల్ మీడియా మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఇందారపు అనిల్ పాల్గొన్నారు.ం

## సిలేశ్వర సిద్దేశ్వర స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

**సూర్య మంథని**



పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలో స్థానిక శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర శివాలయంలో స్వామివారికి నెల రోజుల పాటు మహాన్యాసకపూర్వక రుద్రాభిషేకాలను వేదక్తంగా నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆధ్యాత్మిక  సేవలో పాలు పంచుకున్న భక్తజనులకు బుధవారం వారం ఆలయ ఆవరణలో లోకే కుటుంబ సభ్యులు మనోహర్ శ్రీధర్, రాధా కిషన్ రావు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 24 గంటల భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిత్యం ఆలయంలో స్వామి వారితో పాటు శ్రీ గణపతి అమ్మవారికి సైతం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు అర్చనలను వైభవంగా నిర్వహించారు. ప్రతినిత్యం సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు ప్రత్యేక భజన సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు దుద్దిల్ల గణపతి శ్రీరామ్ భట్ల నరహరి నల్గొండ శ్రీనివాస్ అవధానుల శ్రీనివాస్ జంబోజు రాజేశం  అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదానందం

**సూర్య-పెద్దపల్లి టౌన్ం**



తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కట్ట సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. హైద్రాబాద్ ఉప్పల్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా కమిటీలను ప్రకటించారు. దీనిలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అలువోజు మునీందర్, గౌరవ అధ్యక్షుడిగా కట్ట జనార్ధన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ, తమ నియామకాలకు సహకరించిన సంఘ నాయకులకు కృత్షతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సమాజ ఐఖ్యత కు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుగ్లంపల్లి కు చెందిన కొత్తూరి  తిరుపతి ఇటీవల మృతి చెందగా బుధవారం ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. మానవత దృక్పథంతో స్పందించిన సదయ్య గౌడ్ ను బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో  చిట్టవేని సదయ్య, కొమ్ము జగదీష్, కలకోట లక్ష్మన్, అరెపల్లి సురేష్, చిలుముల రాంమూర్తి, ఎల్కపల్లి ఓదెలు, ఆనంద్  తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని వినతి

**సూర్య మంథని**



మంథని పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద  కేంద్ర ప్రభుత్వ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర 100 రూపాయలు అధికంగా ప్రకటించిన ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం వారి సహాయ సహకారాలతో వరి కొనుగోలు నగదు చెల్లింపులు జరుగుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం వారి ఫ్లెక్సీలు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆర్డీవో అందుబాటులో లేని కారణంతో డిప్యూటీ తాసిల్దార్  వినతిపత్రం అందజేయడంతో పాటు ఈ మేరకు ఫోన్ ద్వారా ఆర్డీవో తో పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్ మాట్లాడి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రేషన్ దుకాణాల వద్ద కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పై త్వరగా స్పందించవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజు సీనియర్ నాయకులు బోగొజు శ్రీనివాస్, చిలువేరి సతీష్ కాసర్ల సూర్య పాల్గొన్నారు

## టిడబ్ల్యుజెఎఫ్ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య సుల్తానాబాద్**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ద్వితీయ మహాసభల కరపత్రాలను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి బుధవారం రోజున సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడాకుల బిక్షపతి, ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని వినోద్, మారం తిరుపతిరెడ్డి, దేవేందర్, సుమన్,బాలరాజు, గోపికృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గడువులోగా పనులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వేములవాడ పట్టణ అభివృద్ధి, ఆలయఅభివృద్ధి పనుల పురోగతి పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో వసతులను మెరుగుపరచాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్ లనుఆదేశించారు. టాయిలెట్లు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు మొదలైనవి ఉపయోగంలోకి వచ్చేలా మరమ్మత్తులుచేపట్టాలని అన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలన్నారు.శామకుంట లోనివెజ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎలి వేషన్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్నెలాఖర్లోగా పూర్తి చేయాలని ప్రజారోగ్య విభాగం ఇంజనీర్ లకు హుకు%శీ% జారీ చేశారు.మున్సిపల్ పరిధిలోని వీధుల్లో తడి, పొడి, హానికర చెత్త వేయడానికి చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. రూ.2 కోట్ల37 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం జంక్షన్ వరకు, కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్ వరకుఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలవాలని సూచించారు. మూలవాగు బ్రిడ్జి మీద టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ పనులు పూర్తయ్యేలా చూడాలనిఆదేశించారు. మూలవాగు బండ్ నిర్మాణ పనుల పురోగతిని నీటి పారుదల శాఖ ఇంజనీర్ ను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలన్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మున్సిపల్ విభాగాలు సంయుక్తంగా మూలవాగు బండ్మీద గ్రీనరీ డెవలప్ చేయాలని అన్నారు.పట్టణంలో ప్రగతిలో జంక్షన్ లు, ఉన్న బ్రిడ్జ్ లు, కల్వర్టుల నిర్మాణాలనుత్వరితగతిన పూర్తి చేయాలని, డివైడర్ల మధ్యలో ప్లాంటేషన్ చేయాలని ఈఈ కిషన్ రావును ఆదేశించారు. సమావేశంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆర్%ం%బి ఈఈ కిషన్ రావు, ఇరిగేషన్ ఈఈఅమరేందర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, వీటీఏడీఏ ఎస్టేట్ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఈశ్వర్

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటిస్తారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలో మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు... పేద ప్రజలకు విద్యా వైద్య భారం కాకుండదనే ఉద్దేశంతో, తెలంగాణ వ్యాప్తంగా మెడికల్ కాలేజిలతో పాటు, ప్రభుత్వ దవాఖానాలను మరింత అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్లను, మంత్రి ఈశ్వర్ బుధవారం పర్యవేక్షించారు. గురువారం మంత్రి హరీష్ రావు హైదరాబాద్ నుండి నేరుగా ధర్మపురి మండల కేంద్రానికి చేరుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన తర్వాత 10 పడకల ఐసీయూ కేంద్ర నిర్మాణానికి భూమిని పూజ చేయనున్నారన్నారు. అనంతరం యాభై పడకల ఆసుపత్రి నిర్మాణపు పనులను మంత్రి హరీష్ రావు పరిశీలించి, నూతన డయాలసిస్ కేంద్రం, ఆక్సీజన్ ప్లాంట్ ను మంత్రి హరీష్ రావు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి నుండి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల నందిమేడారం చేరుకొని, 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి అక్కడే ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో మంత్రి హరీష్ పాల్గొంటారన్నారు, ఈ సందర్భంగా ధర్మారం మండలం నందిమేడారం లో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు... సభకు వచ్చేవారికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. వీరి వెంట డీసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యో రాజేష్, పాల్గొన్నారు.

# వృద్ధురాలికి లిఫ్ట్ ఇస్తానని బంగారు గొలుసు చోరీ

## - రాత్రి కి రాత్రి కేసు చేదించిన పోలీసులు.

## - దొంగా అరెస్ట్...బంగారం స్వాధీనం..

**సూర్య మెట్‌పల్లి**





వృద్ధురాలిని లిఫ్ట్ ఇస్తానని చెప్పి బంగారు గొలుసులు దొంగిలించిన కేసును పోలీసులు సవాలుగా తీసుకొని రాత్రికి రాత్రి చేదించి బంగారం స్వాధీనం చేసుకొని. దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు... ఎస్ ఐ సధకర్ తెలిపిన వివరాల ప్రకారం... కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ వృద్ధురాలు మంగళవారం సాయంత్రం పట్టణానికి చెందిన తన బంధువు శు భకార్యానికి పట్టణ శివారులోని వి ఆర్ ఎం గార్డెన్ కు వచ్చింది. శుభకార్యం పూర్తయిన తర్వాత రాత్రి 8 గంటల సమయంలో తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఫంక్షన్ హాల్ బయటకు వచ్చి రోడ్డు వద్ద ఆటో కోసం వేచి చూస్తుండగా. ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వృద్ధురాలు వద్దకు వచ్చి మాయ మాటలు చెప్పి వృద్ధురాలిని బస్టాండ్ వద్ద తన ద్విచక్ర వాహనం పై దింపుతామని నమ్మించి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వస్తుండగా మార్గమధ్యలో నిర్మానుష్య ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని ఆపి వృద్ధురాలు మెడలో నుండి ఒకటిన్నర తులాల బంగారు గొలుసులు లాక్కొని మెట్‌పల్లి వైపు పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు. దోపిడి కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు పట్టణ ఎస్ ఐ సధాకర్ ఆధ్వర్యంలో బాధితురాలు తెలిపిన ఆనవాళ్ళ మేరకు స్థానికుల సహకారంతో రాత్రి కి రాత్రి గాలింపు చర్యలు చేపట్టి దోపిడికి పాల్పడిన మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన కుంచేపు ఒడ్డయ్య ను అరెస్ట్ చేసి విచారించగా దోపిడీకి పాల్పడినట్లు ఒప్పుకోగా. అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. కాగా మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. రాత్రి కి రాత్రి దోపిడీ కేసును సవాలుగా తీసుకొని కేసు చేదించిన ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, ఎస్ ఐ సధాకర్, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# నిండు ప్రాణాన్ని బలి గొన్న అతివేగం

**సూర్య ఎల్లారెడ్డిపేట**



అతివేగం నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంటుంది. గొల్లపల్లి గ్రామానికి చెందిన అందే నడిపి పోచయ్య(70) అనే వృద్ధుడు హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా గల టి కొట్టు పక్కన టి తాగుతున్నడు. అతివేగంతో వస్తున్నటువంటి ఓమిని వాహనం పోచయ్యను ఢీకొనడంతో అక్కడికక్కడే అతను మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# "సూర్య" కథనానికి స్పందన

## - నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ.

## - మానవత దృక్పథంతో ముందుకు వచ్చిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి జలంధర్.

**సూర్య,రాయికల్**



సూర్య ఎఫెక్ట్

విధి వక్రీంచి తండ్రి మంచాన పడడంతో,తల్లి కష్టించి కుటుంబాన్ని సాగుతూ ఉండగా,మా కుటుంబాన్ని ఆదుకోరు.. అని దీనావస్థలో ప్రాధేయపడ్డా పసిపిల్లల కథనాన్ని ఈనెల 22న "సూర్య" దినపత్రికలో ప్రచురితం చేయగా, దీనికి స్పందించిన గ్రామ,మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబాన్ని తనకు తోచిన విధంగా ఆదుకోవడానికి ముందుకు వచ్చారు.మండలంలోని ఇటిక్యాల గ్రామంలో దొడ్డ వారి లక్ష్మీనారాయణ విధి వక్రయించడంతో కాళ్లు చేతులు పడిపోయి ఏమి చేయలేని పరిస్థితిలో ఉండడంతో, లక్ష్మీనారాయణ పరిస్థితిని చూసిన సామాజిక సేవకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ బుధవారం రోజున 25 కిలోల సన్న బియ్యంతో పాటు, నిత్యవసర సరుకులు,సామాగ్రి అందజేసి తన ఉదారతన్ను చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనావస్థలో ఉన్న కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి,పరిస్థితిని చూసి దాతలు తోచిన సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు బయ్యని అంజి,వేల్పుల లక్ష్మణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగారికా టౌన్ షిప్ 9రోజుల ఆదాయం రూ. 86.25 కోట్లు

## - జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్

**సూర్య కరీంనగర్**

అంగారిగా టౌన్షిప్ లో ప్రత్యక్ష వేలం ద్వారా బుధవారం నాటికి 540 ప్లాట్ లను వేలం వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని వాసర గార్డెన్ లో బుధవారం రోజున అంగారికా టౌన్షిప్ లోని 60 ప్లాట్ లను వేయడం వేయగా రూ. 8.88 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. బుధవారం వరకు 540 ప్లాట్లను వేలం వేయగా రూ. 86.25 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని అన్నారు. బుధవారం నాటి వేలం పాటలో అత్యధికంగా చదరపు గజానికి రూ.11200 మరియు అతి తక్కువ చదరపు గజానికి రూ 6000 ధర పలికిందని తెలిపారు.



24వ తేది గురువారం నాడు ప్లాట్ నెంబర్ 778-819 నుండి 1 & 6,12, 14, 17, 18, 19, 20, 21, 24, 29, 33, 34, 37, 39, 46, 47, 49 అనగా 60 ప్లాట్లు వేలం వేయడం జరుగుతుందన్నారు.

25 వ తేది శుక్రవారం నాడు షెడ్యూల్ ప్రకారం 56 ప్లాట్లతో పాటు గత 10 రోజుల్లో వేలం వేయగా మిగిలిన ప్లాట్లు ( 75 ). 367, 397, 418, 429, 430, 436, 437, 438, 440, 441, 442, 443, 444, 445, 446, 447, 448, 449, 450, 451, 452, 453, 454, 461, 463, 464, 465, 466, 467, 468, 469, 470, 471, 472, 473, 474, 475, 476, 477, 478, 486, 487, 488, 489, 490, 491, 492, 493,



494, 495, 496, 497, 498, 499, 508, 510, 511, 512, 513, 514, 515, 516, 517, 518, 519, 535, 536, 537, 693, 694, 708, 717, 718, 736, 764 ప్లాట్లు కూడా వేలం వేయడం జరుగుతుందన్నారు.

ఓల్డ్ రాజీవ్ అప్లికేంట్స్ వారు వేలం పాటలో పాల్గొనాలంటే ఒరిజినలిటీ ఈ -సేవా రిసిప్ట్ తీసుకురాగలరు. అలాగే కొత్త డీడీ లు కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు గరిమా అగర్వాల్ జీవి శ్యాం ప్రసాద్ లాల్, మెప్మా పీడీ రవీందర్, తాసిల్దార్ కనకయ్య, ఏఈ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.